తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

పేజీలు : 08

మంగళవారం

27 ఆగస్ట్ 2024


## బీజేపీ సభ్యత్వ నమోదులో అగ్రస్థానంకై కృషి చేయాలి

**సెప్టెంబర్ 1న సభ్యత్వ నమోదులో చురుకుగా పాల్గొనాలి**

**మెదక్ ఎంపీ రఘునందన్ రావు, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**



**మొయినాబాద్ (జనంసాక్షి) :** బిజెపి సభ్యత్వ నమోదులో రంగారెడ్డి జిల్లా అగ్రస్థానం కై కృషి చేయాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అజీజ్ నగర్ చౌరస్తాలో గల చాందిని ఫంక్షన్ హాల్ లో రంగారెడ్డి జిల్లా బిజెపి సభ్యత్వ నమోదు 2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జి గా మెదక్ ఎంపీ రఘునందన్ రావు హాజరై మాట్లాడుతూ సెప్టెంబర్ 1న భారతీయ ప్రధాని చే సభ్యత్వ నమోదు ప్రారంభమై రెండు నెలల పాటు కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని ఆదేశించారు. ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు శక్తి వంచన లేకుండా కృషి చేసి సభ్యత్వ నమోదులో రంగారెడ్డి జిల్లా మొదటి స్థానం కై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రజల పార్టీ అని ప్రజలతో మమేకమై మూడు పర్యాయాలు ప్రజలచే ఎన్నుకోబడిందని అన్నారు. పార్టీ ప్రణాళిక సిద్ధాంతాలతో ప్రతి ఒక్క కార్యకర్తను నాయకుని కలుపుతూ సాగుతుందని అన్నారు. దేశ రక్షణ కోసం పని చేస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం మాట్లాడుతూ ప్రధాని ఆదేశానుసారం గ్రామ గ్రామాన పర్యటిస్తూ గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి. జిల్లా స్థాయి నాయకులు మండల స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వినోభానగర్ సమస్యలపై వెంటనే స్పందించాలి

- అధికారులకు డిప్యూటీ మేయర్ ఆదేశాలు
- సదుపాయాలపై అంచనా రూపొందించాలని సూచన
- తమ వినతికి తక్షణమే స్పందించడంపై కాలనీవాసుల హర్షం

**హైదరాబాద్ (జనంసాక్షి)**

తార్నాక డివిజన్‌లోని వినోభానగర్ కాలనీవాసులు ఆదివారం తమ సమస్యలపై డిప్యూటీ మేయర్‌కు వినతిపత్రం అందించిన వెంటనే తక్షణ స్పందన లభించింది. ఈ మేరకు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డిలు జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ వాసులతో కలిసి వినోభానగర్ బస్తీలో పర్యటించారు. అక్కడి శ్మశానవాటికను తనిఖీ చేశారు. అంత్యక్రియలు నిర్వహించడానికి స్థలం, స్నానాల కోసం బోర్ కనెక్షన్, టాయిలెట్స్, రోడ్డు, స్ట్రీట్ లైట్లు, వృద్ధులు కూర్చోవడానికి బెంచీలు



తదితర కనీస సదుపాయాలను కేటాయించాలని కాలనీవాసులు డిప్యూటీ మేయర్‌ను కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ స్పందిస్తూ వినోభానగర్



శ్మశాన వాటికను మల్లాపూర్‌లోని వైకుంఠ దామంలాగా సుందరీకరణ చేయాలని అధికారులను ఆదేశించారు. కావాల్సిన సదుపాయాలపై అంచనాలు తయారు చేయాలని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. శానిటేషన్‌లో భాగంగా డి.ఈ. వెంకటేష్‌ను స్మశానవాటిక లోపల పరిసరాలు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ లాల్, వినోబా నగర్ కాలనీ వాసులు అధ్యక్షుడు మహేష్, మంత్రి ప్రవీణ్ కుమార్, నరసింగరావు, జయా, వినోద్ కుమార్, కిరణ్ కుమార్, హనుమంతు, ఆంజనేయులు, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోండి

**రూ.25 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి : ఆధారాలతో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన మాజీ కౌన్సిలర్**



**తాండూరు అగస్టు 26(జనంసాక్షి)** సర్వే నెంబర్ 130 పూర్తి విస్తీర్ణము 36 గుంటలు ప్రస్తుత భూమి విలువ 25 కోట్ల రూపాయాలు గల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని మాజీ కౌన్సిలర్ జన సత్తా నాయకులు ఠాకూర్ సూరజ్ సింగ్ పేర్కొన్నారు. ఫిర్యాదులో పట్టాదారు షేరుబాను బాయి. కబ్జాకాలములో అబ్దుల్ అజీజ్ ఎపుడో పాకిస్తాన్ వెళ్ళి పోయారని. యిట్టి భూమికి మేము వారసులము అని తప్పుడు పత్రాలు సృష్టించడం ఉపయోగించడం చట్టరీత్యానేరం అని పేర్కొన్నారు. ల్యాండ్ గ్రాబర్స్ మోహ్మద్ అసరార్ అలీ, నిసార్ అలీ హక్కు ఉందని మోహ్మద్ గౌస్ ఇతరులు వీరిద్దరు కలిసి ప్రభుత్వ భూమిని కాజేయడానికి మోసపూరితముగా ప్రయత్నించారని వీరి పైన మరియు కొనుగోలు దారులపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని వెంటనే భూమిని స్వాదీన పర్చుకోవాలని ఫిర్యాదులో నివేదించినట్లు తెలిపారు. ఈ భూమిలో తాండూరు సబ్ రిజిష్టరర్ తేది 23.07.2024, తేది 24.07.2024 రోజు 1. డాక్యుమెంట్ 30.2600/2024,2., 3.2599/2024, 3.నం 3.2586/ 2024, 4. డాక్యుమెంట్ నెం. 2585/2024. ఆ తేదిలలో రిజిస్ట్రేషన్స్ జరిగినాయని ఎలాంటి లేఅవుట్ లేకుండా అక్రమ లే-అవుట్ నెంబర్లు 1, 2, 3, 4, 5, 6, 7, 8, 7/ ఎ, 8, 9, 9/ఎ, 10, 11లు వేసి రిజిస్ట్రేషన్స్ జరిగినాయి. ఒక గజము లక్ష రూపాయాలు చోప్పున, యం.ఎ. ముకతార్ అలీ, కొడుకులు మోహ్మద్ అసరర్, మోహ్మద్ నీసార్ అలీ విక్రయంచడం జరిగిందన్నారు. షేరుబాను బాయి అసలు పట్టాదారుడు షేరుబాను బాయి వారసులు ఎక్కడ? పాకిస్తాన్ వెళ్ళిపోయిన అబ్దుల్ అజీజ్ వ్యక్తికి మేము వారసులము అని చెప్పుకొని వస్తూన్నారు, ఎందుకు వారసులము అని నిరూపించుకొలేక పోయారని వారి వారసులము అయితే ఎందుకు రెవిన్యూ, న్యాయస్థానలలో హక్కులు ప్రతిపాదించలేదని ప్రశ్నించారు. తాండూరు సర్వే నెంబర్ 130 భూమిపై యజమాన్య హక్కులు ఎలా వచ్చాయని , ఎవరికి వచ్చాయి, ఎలా వచ్చాయి, వారసత్వరీత్యాగాని లేక బాగా పంపిణి జరుగటం వలన గాని ప్రభుత్వము నుండి పట్టాపొందుట వలన గాని లేక న్యాయస్థానములో ద్వారా డీక్రీపొందుట వలన గాని లేక మరెదైనా కారణం వలన గాని యిట్టి సర్వే నెంబర్ పై హక్కులు ఎలా వచ్చాయి. ఏ విధంగా హక్కులు వచ్చాయో. అలాంటి వివరాలు వీరి వద్ద లేవని అ కబ్జాలో ఒక రెండు సార్లు పేర్లు ఉంటే మేము వారసులము అని చెప్పుకురావడం. అక్రమ హక్కు ప్రతిపాదించడం కోట్ల రూపాయాలు విలువగల భూమిని కాజేయడమే అవుతుందని తెలిపారు. ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్, స్టాంపు డ్యూటి ఫీజు, చెల్లించకుండానే తన పేరు మీద భూమి హక్కులు, పట్టాదారు పుస్తకాలు పొందడం జరిగిందని అక్రమముగా అక్రమించుకున్న భూమిని విక్రయించటం లేక మరెవరికయిన యివ్వడం లేక ప్రయత్నించటం లేక స్వాదీనములో ఉంచుకోవటం, అక్రమముగా అక్రమించుకొనిన భూమిని విక్రయించటం భూమి సంబందిత శాసనములు చట్టం ప్రకారం నేరముల ప్రకారం ఆరునెలలకు తగ్గకుండా... ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష - జరిమానా విధించబడుతుందని విక్రయించినా స్వాదీనములో అక్రమముగా ఉంచుకున్నందుకు వెంటనే వీరిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.పట్టాదారుని పేరు షేక్ బానుబాయి ఇప్పుడు లేరని ఆమెకు వారసులు కూడా లేరని ఇట్టి ఆస్తికి సంబంధించిన లేరు ఆమేకు వారసులు కూడా లేరు అందుకు ఇట్టి ఆస్తిని పైన చూపబడిన చట్టము ప్రకారం ప్రభుత్వ ఆస్తిని సాధీనం పరుచుకొని చట్ట ప్రకారం చర్యలు చేపట్టి వీరి పై క్రిమినల్ చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఫిర్యాదులో నివేదించినట్లు మాజీ కౌన్సిలర్ తెలిపారు.



## వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

**సీఐ రాహుల్ దేవ్**

**అల్వాల్, ఆగష్టు 26 (జనం సాక్షి) :** వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని సీఐ రాహుల్ దేవ్ అన్నారు. వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా 11 రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపాలలో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. గణేష్ మండపాలలో ఉత్సవాల సందర్భంగా అనేక రకాల రికార్డ్ డాన్స్ లు, స్టేజ్ ప్రోగ్రామ్స్, ఆర్కెస్ట్రా లాంటి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారని, ఎలాంటి గొడవలు, సమస్యలు లేకుండా చాకచక్యంగా వ్యవహరించి గణేష్ మండప నిర్వాహకులు శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. అన్ని విధాల ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని, ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా పోలీసు దృష్టికి తీసుకురావాలని సిఐ వెల్లడించారు. ఎప్పటిలాగే అల్వాల్ ప్రశాంతమైన వాతావరణంలో ఉండేలా హిందూ, ముస్లిం భేదాభిప్రాయాలు లేకుండా పండుగలు జరుపుకోవాలని సూచించారు.

# వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలి

## ఆమనగల్ సిఐ ప్రమోద్ కుమార్

**తలకొండపల్లి ఆగష్టు26(జనంసాక్షి):** తలకొండపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వినాయక చవితి పండుగ సందర్భంగా మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలని, వినాయక విగ్రహ ప్రతిష్ట మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తీసుకోవాలని ఆమనగల్ సిఐ ప్రమోద్ కుమార్ మంటప నిర్వాహకులకు సూచించారు.సోమవారం స్థానిక మండల కేంద్రంలో గణేష్ మంటప నిర్వాహకుల,తో తలకొండపల్లి ఏ ఎస్సై సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన సమావేశం,కు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఐ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ శాఖ రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ,మండపమునకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించినదని అన్నారు. వినాయకుని విగ్రహ ప్రతిష్ట ఏర్పాటుకు అనుమతి కోసం టిఎస్ పోలీస్ పోర్టల్ సైట్ నందు వివరాలను పొందుపరచాలని సూచించారు. నిమజ్జనం వరకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా యువత భక్తిభావంతో ఉత్సవాలు, ఊరేగింపులు నిర్వహించాలన్నారు. ఏదైనా సమస్య ఉత్పన్నమైతే పోలీసులకు సమాచారం అందిస్తే వెంటనే సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.గణేష్ ఉత్సవాలలో నిమజ్జన ఊరేగింపులో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు.గణేష్ ఉత్సవ కమిటీలు,మండప నిర్వాహకులు పోలీసు శాఖ సలహాలు,సూచనలు పాటించి ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు.సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్ వదంతులను నమ్మకూడదని ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసులకు లేదా డయల్ 100సమాచారం అందించాలని అన్నారు.గణేష్ ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని,నిమజ్జనం ఉత్సవాలను అందరూ శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో తలకొండపల్లి ఏఎస్సై సీతారాం రెడ్డి,నరసింహ్మా నాయక్,విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ,మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,మంటప నిర్వాహకులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## వివాహ వేడుకల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్‌పల్లి ఆగష్టు 26(జనంసాక్షి):** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేటకు చెందిన సప్పిడీ వారి వివాహ వేడుకలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు శనివారం పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. మూసాపేట్ వాస్తవ్యులు సప్పిడి దశరథ ఆహ్వానం మేరకు కూకట్ పల్లి ఎన్.కే.ఎన్.ఆర్ గార్డెన్స్ లో జరిగిన వారి సోదరుడు సప్పిడీ జగన్ మోహన్ పుత్రిక అలేఖ్య మరియు అల్లుడు సాయి అక్షిత్ ల వివాహ మహోత్సవంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను అభినందించి శివపార్వతులగా ఎల్లపుడూ సంతోషంగా అందరికీ ఆదర్శంగా ఉండాలని ఆశీర్వదించారు,మిత్రుడు,శ్రేయోభిలాషి సప్పిడీ శ్రీనివాస్ తో కలిసి పెళ్లికి వచ్చిన ప్రముఖులను కలిశారు.



## చేవెళ్లలో ఘనంగా గంప జాతర ఉత్సవాలు

**చేవెళ్ళ, ఆగస్టు 26 (జనంసాక్షి)** చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణమాసం పురస్కరించుకొని మూడవ సోమవారం సందర్భంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి గంప జాతర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ధర్మకర్త, వామనాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయంలో గరుడ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవో, అర్చకులు రమాకాంత్ (కన్నా), నరసింహ, వెంకటేశ్వర స్వామి సేవ బృందం, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంను కలిసిన చాకలి రాజశేఖర్

### గూడూరులోని పలు సమస్యలపై వినతి



**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో గత 10 సంవత్సరాల నుంచి నిరుపేదలకు ఒక్క ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని చాకలి రాజశేఖర్ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు తెలియజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు తప్ప ఇప్పటివరకు ఒక్క డబుల్ బెడ్ ఇల్లు మంజూరు కాలేదని, చాలాసార్లు గత ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకునే నాథుడే లేకపోయాడని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గూడూరులో మొదటి ప్రాధాన్యతలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా రాజశేఖర్ కోరారు. గ్రామంలో వరి పంట చేతికొస్తే అమ్మడం కోసం ఐకెపి సెంటర్లలో పనిచేస్తున్న హమాలీ కార్మికుల గురించి వారికొక చిన్న భవనం నిర్మించాలని విన్నవించినట్టు తెలిపారు. వీటికి మంత్రి సానుకూలంగా స్పందించి కలెక్టర్‌కు, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డికి సిఫార్సు చేసినట్టు తెలిపారు.

## ‘బాలగోకులం’ను వేడుక చేసిన సంస్కార భారతి



**హైదరాబాద్ (జనంసాక్షి) :** సంస్కార భారతి సికింద్రాబాద్ ఆధ్వర్యంలో ముషీరాబాద్ సరస్వతీ ఆలయంలో భగవాన్ శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా “బాలగోకులం” ను తెలంగాణ సంస్కార భారతి జరుపుకుంది. ఈ పండుగ సందర్భంగా ఐదేళ్లలోపు చిన్నారులు శ్రీకృష్ణుడిలా వేషం వేసుకుని వచ్చారు. 5 ఏళ్లు పైబడిన పిల్లలు భగవద్గీత శ్లోకాలను పఠించారు మరియు 10 ఏళ్లు పైబడిన విద్యార్థులు వాటిని పఠించేటప్పుడు శ్లోకాలను అర్థం సైతం చెప్పారు. అంతే కాకుండా కృష్ణుడి జీవితంలోని మైలురాళ్ళు నృత్యం మరియు బ్యాలెట్ రూపంలో కూడా ప్రదర్శించారు. తెలంగాణ సంస్కార భారతి ఆధ్వర్యంలో ముషీరాబాద్‌లోని సరస్వతీ ఆలయంలో ఈ కార్యక్రమం జరిగింది. సంస్కార భారతి తెలంగాణ అధ్యక్షులు పద్మశ్రీ డాక్టర్ కళాకృష్ణ, కూచిపూడి విద్వాంసులు, శ్రీ కెకెవి శర్మగారు, డాక్టర్ వాగ్దేవు శివాజీ గారు, శ్రీనేష్ ఠాకూర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ స్థాయిలో అఖిల భారతీయ సంస్కార భారతి కార్యదర్శి శ్రీ అభిజిత్ గోఖలేజీ హాజరయ్యారు. సంస్కార భారతిలోని అన్ని యూనిట్ల నుంచి 21 మంది విద్యార్థులు ఫైనల్ పోటీల్లో భాగమయ్యారు. వనస్థలి పురం యూనిట్‌చే ఆర్యన్ ఆర్ట్స్ అకాడమీ బాలగోపాలం వారిచే కూచిపూడి కాళీయ నర్తన తిల్లానా చాలా అందంగా ప్రదర్శించబడి ప్రేక్షకుల ప్రశంసలందు కుంది. ఈ పండుగ వేళ అందరూ కృష్ణ చైతన్యాన్ని అనుభవించారు.



## పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులు అరెస్ట్



**తాండూరు అగస్టు 26(జనంసాక్షి)** పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించినట్లు పట్టణ సిఐ జి సంతోష్ కుమార్ తెలిపారు.సోమవారం రాత్రి 09:30 గంటల సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు తాండూర్ పట్టణంలోని హిమాలయ లాడ్జ్ రూం నెం106లో పేకాట అడుతున్న ఆరుగురు వ్యక్తులు ఎస్.రాజు, ప్రసాద్, అంజయ్య, కే. రాజు, ఆర్.రాజు రవీందర్ రెడ్డి విరందరి నివాసం చెనిగేష్ పూర్. అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి పేక ముక్కలు, 6 సెల్ ఫోన్స్, 4 మోటార్ సైకిల్స్ మరియు 21420 రూపాయలు స్వాధీనం చేసుకొని కేసునమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు పట్టణ సిఐ సంతోష్ కుమార్ తెలిపారు.

## లారీ డ్రైవర్‌ను చంపిన కేసులో రెండో ముద్దాయికి ప్రోక్లమేషన్ ఆర్డర్ జారీ

**కోటపల్లి (జనంసాక్షి) :** 2018 వ సంవత్సరం మండల కేంద్రంలో లారీ డ్రైవర్ను కిరాతకంగా చంపిన విషయంలో రెండవ ముద్దాయిగా గుర్తించిన తాండూరు పట్టణంలోని ఇందిరానగర్కు చెందిన అబ్దుల్ సలీం గత కొంతకాలంగా కోర్టుకు హాజరు కాకపోవడం పై ప్రోక్లనేషన్ ఆర్డర్ ను జారీ చేసినట్లు కోటపల్లి పోలీసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి...కోటపల్లి పిఎస్ కు సంబంధించి క్రైమ్ నెంబర్ 18/2018 సెక్షన్ 302, 506 r/w 34 IPC కేసు విచారణకు సంబంధించి రెండవ ముద్దాయి తాండూరు లో ఇంద్ర నగర్ కు చెందిన అబ్దుల్ సలీం S/o అబ్దుల్ రహీం కోర్టు ముందు విచారణకు హాజరుకానందున వికారాబాద్ PDJ కోర్టు అతని ఆచూకీ కొరకు ప్రోక్లమేషన్ ఆర్డర్ జారీ చేసి అతని ఆచూకీ కొరకు ప్రకటన చేయడం జరిగినది. అతడిని సెప్టెంబర్ 13వ తేదీ లోపు కోర్టు ముందు హాజరు కావలసిందిగా ప్రకటనలో తెలియజేశారు. లేనియెడల తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరిక చేశారు.

## డిప్యూటీ మేయర్‌కు ఆహ్వానం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఎన్‌జిఆర్ఐ, ఉప్పల్ శ్రీ అభయాంజనేయ స్వామి కళావరోహణ పురస్కరంగా, శివ పంచాయతన, శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రతిష్ఠాపన కుంభాభిషేక మహోత్సవానికి విచ్చేయాల్సిందిగా ఆలయ నిర్వాహకులు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి దంపతులను తార్నాకలోని వారి క్యాంప్ కార్యాలయంలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అభయాంజనేయ స్వామి దేవాలయం ఎండోమెంట్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, వేణుగోపాల్ రెడ్డి, నాగయ్య అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ఇబ్రహీంపట్నం, ఆగష్టు 26 (జనం సాక్షి) :** యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరేల్లి గ్రామానికి చెందిన రుద్రపల్లి రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది ఆ గ్రామ మాజీ ఎంపిటిసి జ్యోతి అరవింద్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహంపై పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కడారి యాదయ్య,మాజీ వార్డ్ సభ్యులు సీతారాం,నాయకులు పెరుమాండ్ల యాదయ్య, మోహన్, తరసింగ్,,పూజ రమేష్, యట రవి, అబ్బనాగోని సోమయ్య, రాములు, దశరథ్,తదితరులు పాల్గొన్నారు.

# మార్ల వేణు జ్ఞాపకార్థంగా స్టాపర్ బోర్డులు ఏర్పాటు

## •ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలి

**తలకొండపల్లి ఆగస్టు26(జనంసాక్షి):**ప్రజలందరూ రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ్మ,మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య అన్నారు.మండల కేంద్రానికి చెందిన మార్ల వేణు గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించాడు.సోమవారం మార్ల వేణు జ్ఞాపకార్థంగా వారి అన్నయ్య మార్ల సుదర్శన్ తలకొండపల్లి పోలీస్ అధికారుల సహకారంతో స్టాపర్ బోర్డులను ఏర్పాటు చేసి పోలీసులకు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రయాణం చేసేవారు తప్పకుండా హెల్మెట్ ను ధరించి రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలను నడపాలని కోరారు.మా కుటుంబానికి జరిగిన నష్టం మరి ఏ కుటుంబానికి రాకూడదని సహృదయంతోనే వీటిని అందజేశానని అన్నారు.తరచుగా ప్రమాదాలు జరిగే మండల ప్రధాన రహదారిపై వీటిని ఏర్పాటు చేశారు.వాహన చోదకులు హెచ్చరిక



బోర్డులు ఉన్నచోట నిదానంగా ప్రయాణించాలని పోలీసులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్సైలు సీతారాం రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ పద్మ నరసింహ,సర్పంచ్ జ్యోతయ్య,కటికెల శేఖర్,ఎల్కల దశరతం,వడ్డే పాండు,చలిచీమల శ్రీశైలం,వడ్డే రమేష్,కట్టుమల్ల రఘువరన్,తుమ్మ నితీష్,మొగుళ్ల ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా నరసింహా యాదవ్



**కేశంపేట్,ఆగస్టు26(జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా కొత్తపేట గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు పసుల నర్సింహా యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేశానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్కా నరసింహారెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు పాపయ్య గౌడ్, దర్శన్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీ వర్ధన్ రెడ్డి , అందే బాబయ్య తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

# నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు

**ఎల్బీనగర్, ఆగష్టు26,(జనంసాక్షి):**నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు కావున వారు తమ విద్యా ప్రమాణాలు, నైపుణ్యం మెరుగు పర్చుకొని ఆత్మ విశ్వాసం తో ముందుకు వెళ్లగల యువత దేశ ఆర్థిక శక్తిని పెంచ గల్గుతుందనే ఉద్దేశ్యంతో సరూర్నగర్ లోని విక్టోరియా మెమోరియల్ రెసిడెన్షియల్ పాఠశాల నందు 8, 9, 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కొత్తపేట తరపున ఉచితంగా డిక్షనరీలు అందజేసి అవగాహన కార్యక్రమాన్ని లైన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ హెల్త్ క్యాంప్ డాక్టర్ విజయ రంగ, జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షురాలు స్వరాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన సూపరింటెండెంట్ లక్ష్మీపార్వతి కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓ ఎస్ డి ఆవుల సత్యనారాయణ పాల్గొని ఆయన చేతుల మీదుగా డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్ తరఫున లయన్ త్రిపురనేని పద్మావతి, సాఫ్ట్వేర్ ఇంజనీర్ శ్రీకాంత్, లైన్స్ క్లబ్ కొత్తపేట అధ్యక్షులు కర్ణ శ్రీనివాసరావు పాఠశాలకు చెందిన సూపరిండెంట్ లక్ష్మీపార్వతి, ప్రిన్సిపల్ ప్రభుదాస్, వైస్ ప్రిన్సిపాల్ నర్సింగ్, జన




విజ్ఞాన వేదిక నుండి ఫౌండర్ చైర్మన్ డాక్టర్ బ్రహ్మారెడ్డి, జాతీయ అధ్యక్షురాలు స్వరాజ్యలక్ష్మి, ఉపాధ్యక్షులు షేక్ మాసం మియా లైన్స్ క్లబ్ తో పాటు విద్యార్థులకు క్రమశిక్షణ , పట్టుదల ఆరోగ్యము, మంచి అలవాట్ల గురించి ఉపన్యసించారు.లయన్ డాక్టర్ బి విజయ రంగా ఎం జె ఎఫ్ జిల్లా చైర్మన్ హెల్త్ క్యాంప్ డిస్ట్రిక్ట్ 320డి క్లబ్ మెంబెర్స్, స్కూల్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కనులవిందుగా కన్నయ్య పండుగ

## •వైభవంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు పాల్గొన్న బుయ్యని సరళా శ్రీనివాస్ రెడ్డి

**తాండూరు అగస్టు 26(జనంసాక్షి):**కనుల విందుగగా కన్నయ్య పండుగగా జరుపుకు న్నారు. భక్తిపారవశ్యంలో పట్టణంలోని ద్వారకా నగర్ మల్ రెడ్డిపల్లి రోడ్డు మార్గం లోగల ద్వారకా నగర్లో శ్రీకృష్ణ జన్మా ష్టమి సందర్భంగా శ్రీకృష్ణునికి విశిష్ఠ సేవాలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బుయ్యని సరళా శ్రీనివాస్ రెడ్డిపాల్గొన్నారు. కన్నయ్య జన్మదినం సందర్భంగా అలంకరణ తో కూడుకున్న ఉయ్యాలలో కృష్ణుడి ప్రతిమను ఉంచి కనులపండువగా జన్మదిన వేడుకలు నిర్వహించారు ఉదయం నుంచి అర్చనలు, అభిషేకాలు, వస్త్రాలంకరణ, ఉన్న వివిధ రకాల పుష్పాలు, తులసీ మాలలతో



అందంగా అలంకరించారు. అనంతరం ఆయా కాలనీ వాసులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిపారవశ్యంలో పండగ వాతావరణం ఏర్పాటు చేసుకుని ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.

# ఘనంగా గోకులాష్టమి వేడుకలు

## •శ్రీకృష్ణ గొల్లభామల ఆటపాటల తో అలరించిన విద్యార్థులు

**మోమిన్‌పేట ఆగస్టు26(జనంసాక్షి):**మోమిన్ పేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా గోకులాష్టమి వేడుకలు గొల్లభామల నృత్యాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహి ంచారు మండల కేంద్రంలోని భారతీయ విద్యా మందిర్ పాఠశాల విద్యార్థులు వేసిన వేషధారణ నృత్యాలు పలువురిని ఆకట్టుకు న్నాయి గ్రామంలో అంతా ఆటపాటలతో నృ త్యాలు చేస్తూ ఊరేగింపుగా తిరిగారు మండల కేంద్రంలోని అన్ని పాఠశాలల కంటే దీటుగా భారతీయ విద్యా మందిర్



పాఠశాల విద్యార్థులు వేషధారణలు పలు వురిని ఆకట్టుకున్నాయి పాఠశాల కలస్పా ండెంట్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్ర తినిధులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను సహకరించారు.

# మండలంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**మర్పల్లి,ఆగస్టు26(జనంసాక్షి):** మర్పల్లి మండలంలోని గ్రామాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలను సోమవారం జరుపుకున్నారు. మం డల పరిధిలోని పట్లూర్ గ్రామ ంలో ఘనంగా జరుపుకున్నారు. కృష్ణా ష్టమి సందర్భంగా గ్రామ వీధుల్లో శోభయాత్ర నిర్వహించారు. చిన్నపి ల్లలు కృష్ణుని గొల్లభామల వేషధాం ణలో ఆటపాటలతో శ్రీ కృష్ణాష్టమి వేడుకను వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో



గ్రామ ప్రజలు, ఆయా పార్టీల నాయకులు, ఇతరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

## •కన్నుల పండువగా ఉట్టికొట్టే కార్యక్రమం

**తాండూరు అగస్టు26(జనంసాక్షి):** నల్లని వాడు అల్లరి వాడు గోపికలోలుడు యశోద తనయుడుదేవకీ వసుదేవసుతుడు శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు తాండూరు పట్టణం శ్రీ సాయి మేధ విద్యాల యంలో సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణ, గోపికల వేషాధారణతో కోలాటం, యోగ్ షాప్, పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉట్టికొట్టే కార్యక్రమం కన్నుల పండుగ జరిగింది. శ్రీకృష్ణుని వేషాధారణలో ఉన్న చిన్నారులు పోటీపడి పైకి ఎగురుతూ ఉట్టి పగులగొట్టారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలు నేటి తరుణంలో పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు నేర్పించడంలో భాగంగా కృష్ణాష్టమి వేడుకలను ఆనవాయితీగా ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వక్తగా విచ్చేసిన సౌమ్య మాట్లాడుతూ విద్యార్థులు భగవద్గీత




శ్లోకాలు నిత్యం పాటించాలని సూచించారు. ఆంగ్ల మాధ్యమంలో చదివిన మన భారతీయ సంస్కృతిని మరువకూడదన్నారు. సమస మాజ నిర్మాణానికి శ్రీ సాయి మేధ పాఠశాలలో చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సజిత, వైస్ ప్రిన్సి పాల్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రోసారి హై స్కూల్ లో లో కన్నుల పండువగా శ్రీకృష్ణ జన్మాష్టమి

**అల్వాల్, ఆగష్టు26(జనంసాక్షి):** అల్వాల్ లోని రోసారి హై స్కూల్ లో లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. పాఠ శాలలోని చిన్నారులు విచిత్ర వేషధారణ తో వచ్చి అందరినీ ఎంతో ఆకర్షించారు. చిన్నా రులు విచిత్ర వేషధారణతో అలరించారు. ఈ




సందర్భంగా రోసారి హై స్కూల్లో వేషధారణ వేసిన విద్యార్థులకు కరస్పాండెంట్ లక్ష్మణ్ బహుమతులను ప్రదానం చేశారు ఈ వేడుకలలో పాఠశాల హెడ్మాస్టర్ పద్మావతి, ఉపాధ్యాయులు ఫ్రాన్సినా, మూర్తి, పద్మజా, జ్యోతి పాల్గొన్నారు

# కృష్ణాష్టమి రోజున అలరించిన చిన్నారులు

**రాజేంద్రనగర్, ఆగష్టు26(జనంసాక్షి):** సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని చిన్ని కృష్ణ వేషధారణలో చిన్నారులు అలరించారు. ఈ సందర్భంగా తమ తమ చిన్నారులను రాధాకృష్ణుల వేషధారణలో అలంకరించి బాల స్వరూపులుగా తమ చిన్నారుల్లో చూసుకొని తల్లిదండ్రులు మురిసిపోయారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**కేశంపేట్, ఆగస్టు26(జనంసాక్షి):** మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలోని ఆర్ వి స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో గ్రామ వీధులలో ర్యాలీని నిర్వహించి చూపరులను ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాల ప్రిన్సిపాల్ టి. రవీందర్ విద్యార్థులకు కృష్ణాష్టమి విశిష్టతను వివరించారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా పాఠశాలలో వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ లక్ష్మీ, ఉపాధ్యాయనిలు సంతోష , విజయలక్ష్మి, పావని, సువర్ణ , హరిత, శిరీష పాల్గొన్నారు.

## ఫ్రెంట్ లైన్ ది స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- ఆకట్టుకున్న చిన్నికృష్ణుల వేషాధారణ అలరించిన విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు



**తాండూరు,అగస్టు26(జనంసాక్షి):** పట్టణం లోని ఫ్రంట్ లైన్ ది స్కూల్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కృష్ణాష్టమి సందర్భ ంగా రంగు రంగుల దుస్తులతో వివిధ రకాల వేషాధారణలతో పాల్గొన్న చిన్నికృష్ణుల చిలిపి చేష్టలతో పండుగ వాతావరణం నెల కొంది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పా ండెంట్ భరత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థు లకు విద్యతోపాటు మన దేశ సాంస్కృతి సాంప్రదాయాలను పండుగల ప్రాముఖ్యతను తెలియజేయాలని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వేడుకలను నిర్వహించి నట్లు తెలిపారు. ముఖ్యంగా కృష్ణాష్టమి సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు, ఉట్టి కొట్టే కార్యక్రమాలు అథితు లను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా ర్థుల తల్లిదండ్రులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**తలకొండపల్లి, ఆగస్టు26(జనంసాక్షి):**వెల్జాల్ గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ స్థానిక ఉన్నత పాఠశాలలో 1995-96 లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా నిర్వహించారు.27సంవత్సరాల తర్వాత ఉద్యోగాలు సంసార జీవితంలో బిజీగా ఉంటున్న వీరంతా ఒక్కచోటికి చేరి సందడి చేశారు.విద్యను బోధించిన అలనాటి ఉపాధ్యాయులు శ్యామ్‌సుందర్‌రావు, బ్రహ్మ చారి,ఖాదర్ పాషా, నర్సింహయ్య, జంగన్న, వెంకట్రాములు గౌడ్,రామచందర్ రావు, వేడుకలకు హాజరైనారు.ఈ సందర్భంగా గురువులను శాలువా పూలమాలలతో ఘన ంగా సన్మానించారు.ఆటపాటలతో ఉల్లాస ంగా గడిపారు.కార్యక్రమంలో ఓగ్గు జంగ య్య,ఎండి.హాజీ,ఉస్మాన్,గౌస్,ఎ.రవి,సుభద్ర ,పూర్వపు విద్యార్థులందరు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి జన్మాష్టమి వేడుకలు

- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి



**మహేశ్వరం,ఆగస్టు26(జనంసాక్షి):**మహేశ్వ రం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ పరిధిలోని శ్రీ రామకృష్ణ పురం కాలనీ లో శ్రీ కృష్ణా జన్మాష్టమి సందర్భంగా అబిడ్స్ ఇస్కాన్ ప్రతినిధులు నరసింగ్ రావు, శ్రీని వాస్, ఐటిడిఈఎస్ కో ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ వారు నరహరి, గణేష్ బాబు ఆధ్వర్యంలో జన్మ అష్టమి, ఊట్టిబి కార్యక్ర మాని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.నిర్వాహకులు రామారావు, వెం కటేశ్వర్లు, అన్నపూర్ణమ్మ, మునిపల్లి శ్రీనివాస్ నీలిమ,రాధ,స్వర్ణలత,అర్చన, పుష్ప, స్వర్ణ, సురేఖ,భరత్,భరద్వాజ్, భగత్, గోవింద్ మల్లేష్, సుజాత, సరిత, యాకయ్య, బాబులి తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడాలతోపాటు సామజికపరంగా ఎదగాలి

- శామీర్‌పేట్ బషీరాబాద్ ఏసీపీ రాములు



**శామీర్ పేట్ (జనంసాక్షి ):**యువత క్రీడాల పట్ల ఆసక్తి ఏర్పార్చుకొని ఉన్నతంగా ఎదిగి సమాజానికి తొడ్పాటు అందియ్యాలని పేట్ బషీరాబాద్ ఏసీపీ రాములు అన్నారు. సమాజంలో చెడును నిర్మూ లించడానికి యువత పోలీసులకు సహకరించా లని కోరారు. క్రీడాలతో ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసం పొందూతారని పేర్కొన్నారు.సోమవారం శామీర్ పేట్ పోలీసుల అధ్వర్యంలో మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి ఆదేశాలతో మజీద్ పూర్ గ్రామం లోని జైన్ హెరిటేజ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో వాలి బాల్ క్రీడా పోటీలను ఎసిపి రాములు ప్రారంభించారు. ఎసిపి రాములు క్రీడా కారులతో కరచలనం చేసి వాలి బాల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎసిపి రాములు మాట్లాడుతూ.. యువత చెడు అలవాట్ల వైపు చూడకుండా క్రీడల వైపు దృష్టి సారించాలని సూచించారు. నేటి తరం ఫాస్టుఫుడ్ వైపు పరుగులు తీసి ఆరోగ్యం పాడుచేసుకుంటుంద దన్నారు. ఆరోగ్య కరమైన ఆహారపు అలవాట్లు చేసుకోవాలని సూచించారు. అనంతరం శామీర్ పేట్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ..యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు.యువకులు తప్పుడు అలవాట్లతో కుటుంబాన్ని బజారున పడేయొద్దని కోరారు. ప్రజలతో ఫ్రెండ్లీ పోలిసింగ్ గా ఉంటున్నామని తెలిపారు.ఈ ఒక్కరోజు జరిగే ఈ వాలి బాల్ టోర్నమెంట్ లో ఉమ్మడి శామీర్ పేట్ మండలం నుండి 18 టీమ్ లు పాల్గొంటున్నాయని సీఐ శ్రీనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ సిఐ శ్రీనాథ్, ఎస్ఐ లు మునిందర్, హారిక, దశరథ్, పరుశురాం,నాయకులు వేణుగోపాల్ రెడ్డి, మధు క్రిష్ణ,జైపాల్ రెడ్డి, వై ఎస్ గౌడ్, బాలేష్,అనిల్, నాగ రాజు,ఉమ్మడి మండలంలోని పి ఈ టి లు, పోలిస్ సిబ్బంది, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌వి స్కూల్లో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



**కేశంపేట్,ఆగస్టు26(జనంసాక్షి):** మండల పరిధిలోని ఎక్లాస్ ఖాన్ పేట్ గ్రామంలోని ఆర్‌వీ స్కూల్లో ప్రిన్సిపల్ కె.రవీందర్ ఆధ్వర్య ంలో కృష్ణాష్టమి వేడుకలను వైభవ ంగా నిర్వహిం చారు. విద్యార్థినీ విద్యా ర్థులు శ్రీకృష ్ణుడు గోపికల వేషధారణలో చూపరులను ఆక ట్టుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనిలు కే. సబిత, టి. బాలరాజ్ , జి.పూజ పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుని గోపిక వేషధారణతో చిన్నారులు



**ఇబ్రహీంపట్నం, (జనం సాక్షి):** దుష్ట శిక్షణ, శిష్ఠ రక్షణ కోసం ఈ భువి మీద అవతరించిన అవతార పురుషుడు శ్రీకృష్ణ భగవానుడి జన్మదినోత్సవం సంద ర్భంగా ఇబ్రహీంపట్నంలో శ్రీకృష్ణుని, గోపిక వేషధారణతో చిన్నారులు అలరించారు.

# ట్రూ హెల్త్ డైగ్నోస్టిక్స్ క్లినిక్ ఆసుపత్రి ఘనంగా ప్రారంభోత్సవం



**ఎల్బీనగర్ ఆగస్టు 26(జనంసాక్షి):**నాగోల్ డివిజన్ పరిధిలోని ఆనంద్ నగర్ నాగోల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రూ హెల్త్ డైగ్నోస్టిక్స్, క్లినిక్ ని మన్సురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ యం జయవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే మా యొక్క లక్ష్యం మని,ప్రజలకు వున్న అందుబాటు ధరల్లో న్యూరోసర్జన్ ఆర్థోపెడిక్ట్, సైక్యాట్రిక్, ఫిజియోథెరపిస్ట్ అధునాతమైన సీనియర్ డాక్టర్స్ తోటి వైద్యం చేయబడుతుంది మా వద్ద ల్యాబ్ సర్వీస్, మెడికల్ సర్వీస్ ఇవన్నీ అందుబాటులో ఉన్నాయని హెూం సర్వీస్ హెూమ్ డెలివరీ చేయబడును ఎవరైనా హాస్పటల్ కి రానిపరిస్థితుల్లో ఉంటే వారి ఇంటి వద్దకు వెల్లి వైద్యం అందించబడుతుందని అన్నారు. రోజువారి చికిత్స జ్వరం, ఇన్ఫెక్షన్స్, తదితర సంబంధించిన వ్యాధులు కూడా మావద్ద చేయబడును అని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ యం జయవర్ధన్ రెడ్డి, డాక్టర్ కె.శ్రీజ ఆర్థో బోన్స్ స్పెషలిస్ట్ ,డాక్టర్ తిమ్మారెడ్డి ఆర్థోపెడిక్స్, డాక్టర్ టీవిఆర్‌కె మూర్తి సీనియర్ కన్సుల్టేన్ట్, డాక్టర్ క్రిష్ణ రెడ్డి ఆర్థోపెడిక్ట్, డాక్టర్ అమీర్ పాష కన్సుల్టేన్ట్ న్యూరోసార్జెన్, డాక్టర్ జి రామక్రిష్ణ రెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ పి విశ్వకేశన రెడ్డి సీనియర్ కన్సుల్టేన్ట్, హాస్పిటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# అనాధ విద్యార్థులను ఆదుకోవాలి

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సొంటి చంద్రశేఖర్ రెడ్డి



ఎల్బీనగర్, ఆగష్టు26, (జనంసాక్షి): దిల్సు ఖ్నగర్ లోని ఆదర్శ ఫౌండేషన్ లోని అనాథ అమ్మాయిల కోరికమేరకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ రెడ్డి రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మీరు మాకు రక్ష గా మేమందరం సురక్షితంగా దేశానికి రక్ష గా ఎదిగే విధంగా తమకు అండగా నిలిచే ప్రతి ఒక్కరూ తమకు తోబుట్టువులు సోదర సామానులు అని అమ్మాయిలు తమ వద్దకు వచ్చిన బీఆరెస్ ప్రతినిధులకు రాఖీలు కట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా భాగంగా తమకు రాఖీలు కట్టిన పిల్లలకు తినుబండారాలు, మితాయిలు, కూల్ డ్రింక్స్ పంచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోదరీ మణులకు ప్రతి ఒక్కరం రక్షణగా నిలబ డాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జలంధర్, పులికిరణ్, నవీన్, ఈశ్వర్, డేవిడ్, మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## కూకట్పల్లిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బండి రమేష్



**ఏఎం న్యూస్‌కూకట్పలి(జనంసాక్షి):** శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలనగర్ డివిజన్ ఇందిరా నగర్ లో నిర్వహించిన వేడుకల్లో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగిరెడ్డి, లక్ష్మయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.